నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

రూ.50వేలకు మించి తీసుకెళ్లొద్దు



నవతెలంగాణ-మిరుదొడ్డి

లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఆధారాల్లేకుండా రూ. 50 వేలకు మించి నగదును వెంట తీసుకు వెళ్లొద్దని డీసీపీ మల్లారెడ్డి తెలిపారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి చెక్పోస్ట్ వద్ద సోమవారం వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.02 లక్ష నగదును స్వాధీనం చేసుకున్నట్టు డీసీపీ చెప్పారు. సరైన ఆధారాలు చూపిస్తే నగదును ఎన్నికల అనంతరం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి కాంతారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌కు క్యాన్సర్ పరిశోధనా ప్రాజెక్టు

నవతెలంగాణ-పటాన్‌చెరు

రేడియోథెరపీ రెసిస్టెంట్ ట్రస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్స్ ఫెరిటినో ఫాగి, ఐరన్ మెటబాలిజం యొక్క శక్తివంతమైన నియంత్రణలను లక్ష్యంగా చేసుకునే పరిశోధనా ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి కేటాయించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారత ప్రభుత్వం, అణుశక్తి విభాగం (డీఏఈ)లోని బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ (బీఆర్ఎన్ఎస్)దీనికోసం రూ.33 లక్షలను మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, బెస్ట్ సైన్సెస్(బయోకెమిస్ట్రీ) విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి అపాంద్రంగి ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా (సీఐ) పనిచేస్తారన్నారు. అదే విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార మంథారి సహ పరిశోధకుడిగా (కోపీఐ)గా వ్యవహరిస్తారని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో సవాళ్లను ఎదుర్కోవడంలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందిం చడంలో వారు. పరిశోధించనున్నారని, దానికోసం ప్రభుత్వం నుంచి నిధులు సాధించిన డాక్టర్ శాంతి అత, డాక్టర్ రామ్ కుమార్లను ఈ సందర్భంగా వీసీ అభినందించారు.

జహీరాబాద్ పార్లమెంట్ బరిలో 19 మంది..

- స్క్రూటీనిలో 14 మంది తొలగింపు
- నామినేషన్ ఉపసంహరించుకున్న 7 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్ పార్లమెంట్ బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఈనెల 25వ తేదీతో ముగిసిందన్నారు. మొత్తం జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 40 మంది అభ్యర్థులు 68 నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలనలో 18 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. దాంతో ఎన్నికల బరిలో మొత్తం 26 మంది అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. అయితే ఈనెల 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు కాగా 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు మిగిలారన్నారు. జాతీయ పార్టీల అభ్యర్థులు ముగ్గురు ఉండగా 6 మంది వివిధ రిజిస్టర్డ్ పార్టీ నాయకులు 10మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచాంన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ ఏడు సెగ్మెంట్లలో ఈనెల 23వ తేదీ నాటికి 16,40,755 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుషులు 8,01,563 మంది, మహిళలు 8,39,133 మంది, ఇతరులు 59 మంది ఉన్నట్టు కలెక్టర్ తెలిపారు.

మే 13న పోలింగ్.. జూన్ 4న ఫలితాలు

పార్లమెంట్ ఎన్నికలకు మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. 13వ తేదీన ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఉదయం 7.00 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ జరగనున్నదన్నారు. అదే విధంగా ఓటర్లు ఏమైనా సమస్యలు పరిష్కారం కోసం, పిర్యాదులకు సీ-విజిల్ యాప్ తీసుకువచ్చారన్నారు. వాటితో పాటుగా కలెక్టరేట్ లో 1950 ఓటర్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. దానితో పాటుగా ఓటర్లను ప్రలోభపెడితే కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. అంతే కాకుండా సువిధ యాప్‌ను ఎన్నికల కమీషన్ తీసుకువచ్చిందన్నారు. దీంతో పాటుగా దివ్యాంగులు, ముసలివాళ్ల కోసం సాక్ష్యం యాప్ తీసుకువచ్చారన్నారు. ఈ యాప్ ద్వారా వీల్ చైర్ కావాలన్నా, సహాయకులు కావాలన్నా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అదే విధంగా ఇంటి వద్ద నుంచి ఓటు వేసే సౌకర్యాన్ని కూడా వీరికి కల్పించామన్నారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.



కార్మికలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలి

నవతెలంగాణ-సదాశివపేట

మే డే పోరాటస్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం, సంక్షేమ ం కోసం ఎనిమిది గంటల పని విధానం కోసం రాబోయే కాలంలో కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు విప్రవీణ్ కుమార్ అన్నారు. సదాశివపేట సీఐటీయూ ఆఫీసులో మే డే కరపత్రాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886 సంవత్సరం మే 1 అమెరికా చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానం కోరుతూ.. లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన తీస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శనకార్లపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారన్నారు. దాంతో చాలామంది చనిపోగా.. ఎంతోమందికి అనేక గాయాలయ్యాయి. ఆ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ మే 1న కార్మికులందరూ మే డేను ఉత్సాహబరితంగా జరుపుతున్నారన్నారు. కానీ నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం మే డే స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఎనిమి ఎది గంటల పని విధానం స్థానంలో 12 గంటలు పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కాబట్టి ఈ కార్మిక వ్యతిరేక విధనాలపై కార్మికులందరూ ఐక్య ఉద్యమా లకు సిద్ధమవ్వాలన్నారు. ఈ మేడే సందర్భంగా సదాశివపేటలో ప్రదర్శన సభ ఉంటుందన్నారు. కాబట్టి కార్మికులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, వీవోఏ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, గ్రామ సేవకులు, బస్సు డ్రైవర్స్ అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్‌గౌడ్, శ్రీనివాస్,ఏసబ్, భూషణం తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి..

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని గోటిగర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయ పండరి బీజేపీలో చేరారు. జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ ఆఫీసులో మండలాధ్యక్షులు వైద్యనాథ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, భూమయ్య, అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

బాలుడు అదృశ్యం



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గ్రామానికి చెందిన టేకు తుల్జారాం(15) ఈనెల 28 నుంచి కనిపించకుండా పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుల్జారాం తల్లిదండ్రులు వృత్తిరీత్యా బుడిగ జంగం మంజీరా నదిలో చేపలు పట్టుకునేవారు. అయితే ఈ నెల 28(ఆదివారం) రోజు నుంచి తుల్జారాం కనిపించలేదు. అతడి కుటుంబ సభ్యులు తెలిసిన వారి దగ్గర, బంధువుల వద్ద విచారించిన ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో సోమవారం రోజున పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. కాగా బాలుడు తన బట్టలు, బ్యాగు తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లినట్టు వారు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని.. బాలుడి ఆచూకి తెలిస్తే 8712656754 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపిద్దాం



నవతెలంగాణ-రాయపోల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ ఎంపీగా మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిద్దామని బీజేవైఎం మండల అధ్యక్షులు బాగన్నగారి సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెదక్ నియోజకవర్గ ప్రజల సమస్యలపై అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పార్లమెంటులో గొంతు వినిపించాలంటే రఘునందన్ రావు లాంటి మేధావిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి రెడ్డి,ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, రాయపోల్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజు గౌడ్, బూత్ అధ్యక్షులు రవి,కరుణాకర్, శ్రీకాంత్, నాయకులు నాగరాజు,స్వామి,నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

14 ఎంపీ స్థానాలు గెలుస్తాం

- రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి..
- హరీశ్‌రావు రాజీనామాతో సిద్ధంగా ఉండు
- జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ





నవతెలంగాణ-గజ్వేల్, కొండపాక

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని.. పార్లమెంటు ఎన్నికల్లో 14 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్, కొండపాక, కుకునూర్‌పల్లి మండల కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. తొమ్మిదన్నర బీఆర్ఎస్ పాలనలో ప్రజలను మోసం కోట్లాది రూపాయలు దండుకున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని.. లిక్కర్ కాలంలో జైలు పాలైన కవితను కాపాడుకోవడం కోసం బీజేపీతో కేసీఆర్ చేతులు కలుపుతున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామారెడ్డి భూములు కబ్జా చేసి కోట్లు గడిచాడని ఆరోపించారు. కానీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా అభిమానం పొందిందన్నారు. అనేక ప్రజా సంక్షేమాలతో ముందుకు వెళున్నామన్నారు. దాంతో ప్రతిపక్షాలకు నిదుర పట్టడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వేరే వేరే కారణాలతో అక్కడక్కడ చనిపోయిన రైతులను కూడా పంట నష్టపోయి చనిపోయినట్లు బీఆర్ఎస్ నాయకులు చెప్పడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని.. ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో హరీశ్‌రావుకు చెమటలు పడుతున్నాయన్నారు. ప్రాజెక్టుల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని.. వాటిని తప్పుదోవ పట్టించేందుకు కేసీఆర్ పంటలు ఎండిపోతున్నాయనే సాకుతో గ్రామాలు సంచరిస్తున్నారన్నారు. కాగా మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ తీసుకురావాలన్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల భూములను లాక్కొని.. ఫామ్‌హౌస్‌లో పంటలు పండించేందుకు ప్రాజెక్టులకు భూములు సేకరించిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. అలాగే రఘునందన్‌రావు ఎమ్మెల్యే ఉండి చేయలేని అభివృద్ధిని ఎంపీగా ఎలా చేస్తారన్నారు. మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఎలక్షన్‌రెడ్డి, భూమిరెడ్డి, నాయిని యాదగిరి, నరేందర్ రెడ్డి, ముత్యాలు, రంగారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ మాజీ గాడిపల్లి భాస్కర్, నక్క రాములు గౌడ్, నక్క రేగొండ, సురేష్, రాజు, ఆంక్ష రెడ్డి, లింగారావు, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జగదేవపూర్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-జగదేవపూర్

గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి సోమవారం జగదేవపూర్ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేని నగదు కానీ మద్యం మరియు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులను, మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు చెప్పారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని.. మూడు షిఫ్టులుగా 24 గంటలు విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతీ వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలన్నారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలన్నారు. ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది ఉన్నారు.



ఎంపీపీ సాయిలుపై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ గజ్జల సాయిలుకు భారీ షాక్ తగిలింది. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలానికి చెందిన ఎంపీటీసీలు ఎంపీపీ సాయిలు పై అవిశ్వాసం ప్రకటించారు. సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీవో సదానందంకు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పోలీసు రాజులు మాట్లాడుతూ.. ఎంపీటీసీ సభ్యుల మాటకు విలువ ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తున్న ఎంపీపీపై అవిశ్వాసం ప్రకటించామన్నారు. అవిశ్వాసం ఆమోదం జరిగితే తరువాతి ఎంపీపీ ఎవరు అనే చర్చ మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్, నర్సింలు,లలిత, భాగ్యలక్ష్మి, పోచవ్వ లక్ష్మి ఉన్నారు.

ఎవరికి ఓటేస్తే మేలైతదో ఆలోచించండి

- కలెక్టర్‌గా పనిచేసి జిల్లాపై అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డినే భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సదాశివపేట

ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగుతుందో.. ఎవరైతే అభివృద్ధికి బాటలు వేస్తారో అలాంటి వ్యక్తికే ఓటు వేసి గెలిపించుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యావంతుడు, సామాజిక సేవకుడు, కలెక్టర్‌గా పనిచేసి జిల్లాపై మంచి పట్టున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తేనే.. అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సదాశివపేట పట్టణంలో సోమవార సాయంత్రం జరిగిన రోడ్డు షోలో.. వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో నర్సాపూర్, గజ్వేల్, సంగారెడ్డి ఇలా ఏ ప్రాంతంలోనైనా మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 200 పింఛన్‌ను రూ.2000 చేశామని, ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను లక్ష రూపాయలు ఇచ్చామని, ఆడపిల్ల కాన్పులకు పోతే సర్కారు దవాఖానాలో కేసీఆర్ కిట్టు కూడా అందజేశామన్నారు. అంతేకాకుండా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచామన్నారు. కానీ కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అన్ని వర్గాలను మోసం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అబద్దాలకు, మోసాలకు మద్దతు ఇచ్చినట్లు అవుతుందన్నారు. కాబట్టి ఒక్కసారి గుండెమీద చేయి వేసుకుని.. బాగా ఆలోచించి అభివృద్ధి కృషి చేసే వెంకట్రామిరెడ్డికే ఓటేయాలన్నారు. అంతకుముందు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, హరీశ్‌రావుల సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. మెదక్ జిల్లాకు 11 ఏండ్లు కలెక్టర్‌గా పని చేశానని.. ఈ ప్రాంతం గురించి పూర్తి అవగాహనతో ఉన్నదన్నారు. తనను ఎంపీగా గెలిపించిన వెంటనే, నిరుద్యోగులు ఉద్యోగాలు ఇప్పిచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. అప్పుడు అధికారిగా ఆదరించారని.. ఇప్పుడు ఎంపీగా ఆశీర్వదించాలని కోరుకున్నారు. పీవీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం సంగారెడ్డిలో కోచింగ్ సెంటర్ ఓపెన్ చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సదాశివపేట పట్టణంలో మరియు మండలంలో చాలామంది డిగ్రీ అర్హత పొందిన విద్యార్థులు సమయానికి ఉద్యోగం రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎంపీగా గెలిచిన వెంటనే సంగారెడ్డిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రతీ గ్రాడ్యుయేట్ స్టూడెంట్‌కు స్కిల్స్ నేర్పించి, ఆరు నెలలకొకసారి కంపెనీలు తెప్పించి ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, ఎంఏ ముఖీమ్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పటేల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, దేశ్ పాండే, కోడూరి రమేష్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిల్ల మల్లన్న, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీరు అందించండి



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రతీ రోజూ మంజీరా నీరు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మండల హెచ్ఎండబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మండలంలోని దయారా గ్రామ పంచాయతీ పరిధిలోని దయర, గండిగూడ, గండిగూడ కాలనీ, బొమ్మన కుంట గ్రామాలు వున్నాయని అన్నారు. ఎండకాలం తీవ్రమడం, తాగు నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గండిగూడ, గండి గూడ కాలనీలలో వారం రోజులకొకసారి నీరు రావడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. దాదాపు 10 వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీ పట్ల సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా.. కింది స్థాయి అధికార్ల నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీరు దొరకడం లేదన్నారు. బొల్లారం పరిశ్రమలు పక్కనే వుండడంతో, భూ గర్భ జలాలు పూర్తిగా కలుషితం అయ్యాయన్నారు. గాండిగూడ, కాలనీలకు ప్రతి రోజూ మంజీరా నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, జయరాజు, రవి పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో బీఆర్ఎస్ రోడ్డు షో..



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగల్‌గిద్ద మండల కేంద్రంలో సోమవారం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నదన్నారు. తాను తీసుకువచ్చిన ఎన్‌హెచ్-161ను.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ తానే తీసుకువచ్చానని గొప్పలు చెబుతున్నాడని ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఆయన దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే చూపించాలని అడిగితే.. ఏవో దొంగ కాగితాలు చూపెడుతున్నారని ఆరోపించారు. స్టేట్ రోడ్‌లైన్‌గా ఉన్నదానిని జాతీయ రహదారిగా మార్చడానికి పెట్టిన పత్రాలను చూపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వారు మంజూరు చేసినట్టు ఏవైనా కాగితాలు ఉంటే చూపెట్టాలని.. ఎన్ని కోట్లు మంజూరు చేయించారో చూయించాలన్నారు. లేని యెడల ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలని సవాల్ విసిరారు. ఈ హైవే రోడ్డు కోసం గతంలో తాను శంకరంపేట నుండి నారాయణఖేడ్ వరకి పాదయాత్ర చేసినట్టు గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి, మంత్రితో ఒప్పించి ఈ హైవే రోడ్డును తానే తెచ్చానన్నారు.

ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే.. మీ కుటుంబంలో ఒకడిలా ఉండి సేవ చేస్తానని కోరారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే.. తాను, భూపాల్ రెడ్డి జోడెడ్ల లాగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగేంద్ర రావు, పార్టీ మండలాధ్యక్షులు విఠల్‌రావు పటేల్, పండరి, మండలాల నాయకులు నాగప్ప, రాజేందర్ రావు, జనార్దన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శివశంకర్, వెంకట్రావు, నాగల్‌గిద్ద మండల నాయకుడు సంజీవ్‌యాదవ్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు

- సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్
- మేడే ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కార్మిక హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని, ప్రపంచ కార్మిక దినోత్సవ 'మేడే' ను జయప్రదం చేయాలని సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. నారాయణఖేడ్‌లోని సీఐటీయూ ఆఫీస్‌లో వివిధ రంగాల కార్మికుల సమావేశాన్ని సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదన్నారు 29 రకాల కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, ఇది పూర్తిగా కార్మికులకు వ్యతిరేకమైందన్నారు. 8 గంటల పని దినం, కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి చట్టాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఈ చట్టాలు గత అనేక ఏళ్లుగా మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాడి సాధించుకున్నవే అన్నారు. కనీస వేతనాలు డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం రూ.28300 ఉండాలన్నారు. కానీ ఎక్కడా కనీస వేతన అమలు చేయని పరిస్థితి ఉన్నదన్నారు. నిత్యవసరసర సరుకుల ధరలు పెద్ద ఎత్తున పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. కార్మికులు, ప్రజల పైన భారాలు మోపి.. సంపదను మొత్తం ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ లకు దోచిపెడుతున్నదన్నారు. అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ కార్మికులు, ఉద్యోగులకు నెలనెల జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో, హమాలీ భవన నిర్మాణం, అసంఘటితరంగా కార్మికులుకు కనీస గుర్తింపు లేదన్నారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులకు హక్కులు లేకుండా చేయాలని కేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తున్నదన్నారు. కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని.. మేడేలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ నారాయణఖేడ్ బాధ్యులు సతీష్, నాయకులు సుధాకర్, రవి, బసప్ప, శకుంతల, సుశీల తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంద్రేశం పెద్దవాగులో కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంద్రేశం మాజీ సర్పంచ్ బండి హరి శంకర్, మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి లు అధికారులను డిమాండ్ చేశారు. ఇంద్రేశంలోని పెద్దవాగు, (పాముల వాగు) కబ్జాలపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం ఇరిగేషన్ ఇరిగేషన్, తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ఇంద్రేశం గ్రామం శివారులో గల పెద్దవాగు లో సర్వే నెంబర్ 178 లో గల బప్పర్ జోన్ లో బచ్చుగూడ కు చెందిన ఎల్ నరసింహారెడ్డి కబ్జా చేసి అందులో మట్టి నింపుతున్నారని ఆరోపించారు. వాగులో కలవకుండా కల్వర్టును మూసివేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఈ అక్రమ నిర్మాణం వల్ల వాగులోకి నీటిని వెళ్ళనీయకుండా కొట్టుకుపోతుందని.. అలాగే రహదారి ఇరువైపులా ఉన్న నిర్మాణాలను ప్రమాదము పొంచి ఉందన్నారు. ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టిన నరసింహారెడ్డిపై చర్యలు తీసుకోవడంతో పాటు క్రమ నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలను ఆపని యెడల జిల్లా అధికారులను సైతం కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి, సాయి గౌడ్, నవీన్ రావు, రవీందర్ బాబు, శివరాజ్, ప్రభాకర్ రెడ్డిసిటిజన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కవులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం జరిగిన సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ రాష్ట్ర సదస్సు పై సామూహిక దాడికి పాల్పడిన బీజేపీ, ఏబీవీపీ అరాచక శక్తులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ.. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాడిని ఖండిచారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యయుతంగా కవులు, రచయితల సాహిత్య సదస్సు జరుగుతుండగా.. బీజేపీ, ఏబీవీపీ అరాచక శక్తులు మూక దాడికి పాల్పడి కవులు, రచయితలపై దౌర్జన్యం చేసి గాయపరిచారన్నారు. ఇది బీజేపీ ఫాసిస్టు సంస్కృతికి నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను బీజేపీ పలు సందర్భాల్లో తుంగలో తొక్కి భౌతిక దాడులకు పాల్పడిందని విమర్శించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో బీజేపీ ప్రోద్భలంతో ఏబీవీపీ శక్తులు హాల్ లోపలికి వచ్చి బ్యానర్ చింపి, సభను అడ్డుకుని.. డా: పసునూరి రవీందర్, ప్రొఫెసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షఉపీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశార న్నారు. దాడి చేయడమే కాకుండా అక్కడ ఉన్న మహిళలను అవమానించారన్నారు. ప్రశాంతంగా ఉన్న యూనివర్సిటీలను కాషాయ మూకలు కలుషితం చేస్తున్నాయని విమర్శించారు. డాక్టర్ పసునూరి రవీందర్ ఇతర కవులపై దాడికి పాల్పడిన మతోన్మాద దుండగులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఘటన పూర్వపరాలను విచారించి కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడా లని ఈ దాడులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండిం చాలన్నారు.కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఆర్థిక ప్రగతి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థిక ప్రగతి సాధిస్తారని ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. సోమవారం ఇరుదడి మండల కేంద్రంలో ఆయిల్ ఫామ్ సాగును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 11వేల పైచీలు పీకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు అవుతుందన్నారు. అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఉద్యానవన శాఖ అధికారి అనిల్ కుమార్, క్షేత్ర సహాయకుడు ఆంజనేయులు రైతులు అంజిరెడ్డి, బాపురెడ్డి, బాలరాజు నర్సింలు, ధారా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

సంగారెడ్డి

మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే..



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన మాదారంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు మాదారం గణేష్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, రేణుక ఎల్లమ్మ తల్లి భక్తులు పాల్గొన్నారు.

బీరప్ప కామరాతి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పుల్కల్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన బీరప్ప కామరాతి కల్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సొంత గ్రామమైన పుల్కల్‌లో బీరప్ప కామరాతి ఉత్సవాలు జరపడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి రజాక్ అలీ, గ్రామ అధ్యక్షులు విట్టల్, ఉపాధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపాలీ 2వ వార్డు కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీ..

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్దా ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. ప్రతీ వాహనాన్ని ఆపుతూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలను నమోదు చేసుకుంటు నారు. ప్రయాణికులు కూడా అధికారులకు మద్దతు తెలుపుతూ తనిఖీలకు సహకరిస్తున్నారు. కాగా ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించే అధికారులకు తాగునీరు, టెంట్ ఫ్యాన్ లాంటి కనీస మౌలిక వసతులను కల్పించాలని పలువురు జిల్లా ఎన్నికల అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, అంజన్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నీలం మధు ప్రచారానికి ఘన స్వాగతం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాలీటీలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్‌కి బొల్లారం 15వ వార్డు కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.లక్ష్మారెడ్డిలు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారితో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, పిఎల్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లింక్‌రోడ్లను బి.టితో పూర్తి చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాలా చోట్ల లింక్‌రోడ్లను పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొలకలపాడు, రేజింతల్ గ్రామాల లింక్‌రోడ్డు దుస్థితే ఇందుకు నిదర్శనం. ఏండ్ల తరబడి నుంచి ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే లేకపోవడంతో.. ఆయా గ్రామల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.ఈ రోడ్డు గుండా నిత్యం ప్రయాణాలు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మలకల్ పాడు-రేజింతల్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పరిస్థితి కూడా ఇలానే ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. ఈరోడ్లను బీ.టిలు మార్చి.. సమస్యను పరిష్కరించాలని కోరతున్నారు.

ఘనంగా మైసమ్మ జాతర

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారం పరిధిలోని రాయని చెరువు కట్ట మైసమ్మ జాతర ఉత్సవాలను సోమవారం స్థానిక పరిసర గ్రామాల ప్రజలు అత్యంత సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిన్నారం పరిసర గ్రామా లకు చెందిన ప్రజలు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువత, మహిళలు రైతులు, అన్ని వర్గాల సముదాయాలు పాల్గొని రాయిచెరువు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

బొల్లారం మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా ఎండి అమీర్ ఖాన్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా ఎండి అమీర్‌ఖాన్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి హబీబ్ హుస్సేన్(జాని) చేతుల మీదుగా మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్య ర్థి నీలం మధు ముదిరాజ్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అమీర్‌ఖాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మైనార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి, మునీర్, కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి, తహీర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సోహైల్, ఇమ్రాన్ తదితరులున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్‌లకు ఓటర్ అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని సీనియర్ సిటిజన్‌లు, ట్రాన్స్‌జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల ద్వారా ఓటు వేసే విధానంపై వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులకు అవగాహన కల్పించారు. 40 శాతం వికలాంగత్వం నుంచి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు ఇంటివద్దని ఓటు హక్కును వినియోగించుకుని సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించి ందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పాటు మెదక్ జిల్లాలోని మెదక్ పార్లమెంటు పరిధిలోకి వచ్చి సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం అన్ని పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ఏర్పాటు రాంపుల ఏర్పాటు తాగునీరు ఇతర మౌలిక వసతుల ఏర్పాటు కల్పించి నట్లు తెలిపారు. 80 ఏండ్లు పైబడి నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్లకు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా ఆయా పోలింగ్‌స్టేషన్‌లలో బీఎల్వోలు నిర్ణయిత ప్రొఫార్మాలో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం.. సాక్ష్యం అనేఆప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని ఓటు హక్కు వినియోగం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 25 నుంచే జిల్లాలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కంటి చూపు లేని వారు బ్రెయిలీ లిపి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లు వికలాంగులుతో అధికారులు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జీ.తివారి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ శాతం పెంచాలని, ప్రజాస్వామ్యం ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్లు, వికలాంగులు, అధికారులు ఓటర్ల తో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, డీడబ్ల్యు, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అఖిలేష్ రెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్లో ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని 1వ వార్డు మాణిక్ ప్రభు విధిలో సోమవారం గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి, తెలంగాణ మాజీ ఇండస్ట్రీయల్ చైర్మెన్ మహ్మద్ తన్వీర్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ.. ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. 400 పైన సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మార్చుతామనే లక్ష్యంతో నేడు బీజేపీ మూర్ఖపు ప్రకటనలు చేస్తున్నదని మండిపడ్డారు. కానీ నిరుపేద ప్రజలు, అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాబట్టి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జహీరాబాద్ టౌన్ లోని 1వ వార్డ్ మాణిక్ ప్రభు వీధిలో ఇంటింటి కరపత్రాలు పంచుతూ సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మంకాల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొల్ల.భాస్కర్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కర్ హయాంలోనే నేషనల్ హైవే మంజూరు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నేషనల్ హైవే-161 అకోలా, నిజాంపేట్, నాందేడ్, నిజాంపేట్ టు బీదర్ రహదారి సురేష్ షెట్కర్ హయాంలోనే మంజూరైందని గిరిజ శెట్కార్ అన్నారు. జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి నివాసంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. గెజిట్‌తో కూడిన చూపిస్తూ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందే అని.. తామే మంజూరు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఖేడ్ అభివృద్ధి సురేష్ షెట్కర్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధారాల్లేకుండా.. బీఆర్ఎస్ పాలనలో నేషనల్ హైవే జరిగిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆధారాల్లేకుండా మాట్లాడితే ఆయన హయాంలో జరిగిన భూ కుంభకోణాలు బయట పెడతానన్నారు. నారాయణఖేడ్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. కాబట్టి పార్లమెంటు ఎన్నికల్లో సురేష్ కుమార్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

అన్నారం నుంచి గుమ్మడిదల వరకు నీలం మధు భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారం నుంచి మండల కేంద్రమైన గుమ్మ డిదల వరకు ఆదివారం సాయంత్రం భారీ బైక్ ర్యాలీ మరియు రోడ్ షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. ఇందిరాగాంధీ మెదక్ పార్లమెంటు నుంచి గెలిచి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన విషయాన్ని ఓటర్ మహాశయులకు తెలిపారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాగా డీసీసీ అధ్యక్షురలు నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌లకు గుమ్మడిదల మండల కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు, నిర్మలా జగ్గారెడ్డి, ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, వీరారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, రాజ్యలక్ష్మి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మే 1వ తారీఖున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ కరపత్రం విడుదల చేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలంటే ఎటువంటి ఆందోళనలు, ఒత్తిడలకు గురి కాకుండా.. వారిలో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత 29 ఏండ్ల నుంచి ప్రముఖ విద్యావేత్త ఐఐటి చుక్కా రామయ్య సారథ్యంలో మోడల్ ఎంసెట్, పరీక్షలను నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే పరీక్షల మాదిరిగానే ఈ యేడు కూడా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పరీక్షలకు సంసిద్ధులు కావాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం 9652510276, 9705488732 నెంబర్లను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, నాయకులు, శేఖర్, వినోద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బండి సుధాకర్‌కు 5స్టార్ అవార్డు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అనునిత్యం అందుబాటులో ఉండి అత్యుత్తమ సేవలు అందించినందుకు ఐసీటీసీ సిబ్బంది లాబ్ టెక్నీషియన్ బండి సుధాకర్, కౌన్సిలర్ దండయ్యకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 5స్టార్ అవార్డు ఇచ్చింది. ఈ నేపథ్యంలో యునైటెడ్ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతను సోమవా రం సన్మానించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించడం తో ఈ అవార్డ్ రావడం సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో నూ ఇలానే మంచి సేవలు అందించి మరిన్ని అవార్డులు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మహమ్మద్ గౌస్ పాషా, యూనియన్ జనరల్ సెక్రెటరీ ఏలిష, వైస్ ప్రెసిడెంట్ పవన్, నాయకులు కృష్ణ, వసీం, గోపాల్, సుమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011(Public Interest Foundation &Ors. Vs Union Of India &Anr,)

Name and address of Candidate : **NEELAM @ NILAM MADHU**

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of Election : **General Election House of People (Lok Saba)-2024**

Name of Constituency : **Medak Parliamentary Constituency**

I NEELAM @ NILAM MADHU, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending Criminal Cases

SL. No.	Name of the court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)	
1	Hon'ble JFCM at Sangareddy	FIRNo.864/ 2024PS-Patancheru	Investigation stage	Section188 r/ws. 109 of Indian Penal Code	Alleged that Neelam Madhu has is gathering voters through his mobile for canvassing on polling day
2	Hon'ble JFCM at Sangareddy	FIR No 1003/ 2023PS – Petbasheerabad	Investigation stage	Section 171(B) r/ws. 171 (E) of IPC and Section 34(F) of Telangana Excise Act.	Alleged that Neelam Madhu engaged people to distribute liquor to the public.
3	Hon'ble JFCM at Sangareddy	FIR No 828/ 2023PS – Patancheru	Investigation stage	Section 341, 506 r/ ws. 34 and Section 24 r/ws. 26 of Telangana Police District Act.	Alleged that Neelam Madhu threatened opponent party members by showing index finger and violated model code of conduct rules on 10/ 11/2023
4	Hon'ble JFCM at Sangareddy	FIR No 284/ 2023PS – BDL Bhanur	Investigation stage	Section 171B, 171E, 188 r/ws.109 of IPC	Alleged that under the direction of Neelam Madhu, Kummari Shiva Kumar, Vanga Vikram Reddy were found distributing money to voters
5	Hon'ble JFCM at Sangareddy	FIR No 477/ 2023PS – Ameenpur	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission
6	Hon'ble JFCM at Sangareddy	FIR No 691/ 2023PS – Patancheru	Investigation stage	Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC	Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way – 65 firing Crackers...
7	Hon'ble JFCM at Sangareddy	FIR No 85/ 2023PS – Jinnaram	Investigation stage	Section 147, 148, 109, 452, 324, 306/ 511 r/w Section 149 of IPC	Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences...
8	Hon'ble JFCM at Sangareddy	FIR No 284/ 2023PS – Patancheru	Investigation stage	Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC	Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved
9	Hon'ble JFCM at Sangareddy	FIR No 191/ 2023PS – Patancheru	Investigation stage	Section 188, 290 of IPC and Section 3 of PDPP Act	For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic
10	Hon'ble JFCM at Sangareddy	FIR No 192/ 2023PS – Patancheru	Investigation stage	Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC	Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur
11	Hon'ble JFCM at Sangareddy	FIR No 338/ 2022PS – Patancheru	Investigation stage	Section 420, 406, 120B, 447 of IPC	Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu....
12	Hon'ble JFCM at Sangareddy	FIR No 149/ 2022PS – Patancheru	Investigation stage	Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC	Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu...
13	Hon'ble JFCM at Sangareddy	FIR No 687/ 2021PS – Patancheru	Investigation stage	Section 420 of IPC	Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him"
14	Hon'ble JFCM at Sangareddy	FIR NO 376/ 2021PS – Patancheru	Investigation stage	Section 447, 427, 504 & 506 of IPC	Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions...

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d

MATTIPALLY SAIDULU

9 నామినేషన్ల ఉపసంహరణ, బరిలో 44 మంది

రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఉపసంహరణలో 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో మొత్తం 54 నామినేషన్లు దాఖలవగా ఒక్క నామినేషన్ తిరస్కరణకు గురైంది. మిగితా 53 మంది అభ్యర్థుల నామినేషన్లకుగానూ తొమ్మిది మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగితా 44 మంది అభ్యర్థులు మెదక్ పార్లమెంట్ బరిలో నిలిచినట్లు తెలిపారు. కాగా స్వతంత్ర అభ్యర్థులు బద్రేష్, తుమ్మలపల్లి పృథ్వీరాజ్, కె. బంగారయ్య, వరికోలు శ్రీనివాస్, పి.మల్లికార్జున్, జి. శ్రీనివాస్, మంతురి బాబు, యుగతులసి పార్టీ అభ్యర్థి అనిల్ మొగిలి, తెలంగాణ రాజ్య సమితి పార్టీ అభ్యర్థి తుపాకుల మురళీ క్రాంత్ తమ నామినేషన్లను ఉపహరించుకున్నట్లు తెలియజేశారు. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనుంది.

సీఎస్ఐ చర్చిలో వేకేషన్ బైబిల్ క్లాసులు ప్రారంభం

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని సి ఎస్ ఐ చర్చిలో వేకేషన్ బైబిల్ క్లాసులు నేటి నుంచి మే 4 వ తేదీ వరకు నిర్వహించడం జరుగు తుందని ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి రోజు నాగులాపల్లి, రైలాపూర్, ముద్రాజ్ పల్లి ఎల్లమ్మగూడ, గాగిల్లాపూర్, నర్సాపూర్ నుంచి విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రెవ. బాల సుందర్, ప్రెసబైటర్ ఇంచార్జ్ అరుణ్ అర్థర్, సండే స్కూల్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, మరి పాస్ట్రేట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

సీఐటీయు జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్

మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మెదక్‌లో మాట్లాడుతూ మే 1వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో కార్మిక పతాకావిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలలో జరిగే మేడే కార్యక్రమాలకు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు అన్ని మండలాల్లో పాల్గొనాలని కోరారు. 1886 మే ఒకటవ తేదీన అమెరికాలో జరిగిన పోరాట స్ఫూర్తితో ఇప్పటివరకు కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం, సమస్యలను పరిష్కరించుకునేందుకు భవిష్యత్తు పోరాటాల నిర్వహణకు ఐక్య పోరాటం సాగించేందుకు సిద్ధపడాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జెండా ఆవిష్కరణకు ఎన్నికల కమీషనర్ అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉందని ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఏఎన్ఎంస్, మధ్యతరగతి ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి వివోఏలు, 104, 108, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు అందరూ మేడే కార్యక్రమాల్లో ప్రతి గ్రామంలో మండలాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వాహనాల తనిఖీలో పట్టుబడ్డ నగదు

నవతెలంగాణ-టేక్మాల్



మండలంలోని బొడ్మట్ పల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నాందేడ్ నుంచి టేక్మాల్ వస్తున్న బీబీ పాటిల్ తమ్ముని కొడుకు అబినవ్ పాటిల్ వాహనం తనిఖీ చేయగా లక్ష రూపాయల నగదు పట్టుపడ్డాయి. ఈ డబ్బుకి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఇట్టి డబ్బులు సీజ్ చేసినట్లు ఎస్సై మురళి తెలిపారు. టేక్మాల్ నుండి హుటాహుటి వచ్చిన ఎంపీ బీబీ.పాటిల్ వాహనాన్ని కూడా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఏఎస్ఐ తుక్కయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ విజయం కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్, అనంతసాగర్ గ్రామాలలో సోమవారం బీజేపీ నాయకులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు విజయంకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేశారు. ప్రతి ఓటర్ను తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల భూపాల్, అసెంబ్లీ కో కన్వీనర్ చిలకమర్రి గోవింద్ కృష్ణ, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాలచంద్రం, దుబ్బాక అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జి అరిగే ఆంజనేయులు, రాష్ట్ర ఓబీసీ నాయకులు కరణం గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వద్ద బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి



త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో రాజకీయ పార్టీలు ప్రచార జోరును పెంచాయి. మండల బీజేపీ నాయకులు సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు బాల్ రెడ్డి అధ్యక్షతన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగిలో ఉపాధి హామీ కూలీలకు వారి పని స్థలంలో కలిసి మాట్లాడారు. మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీని గెలిపించాలని, మెదక్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా దుబ్బాకలో జరిపిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, శక్తి కేంద్ర ఇంఛార్జి లు నరేష్, గురు పాదం, లక్ష్మణ సీనియర్ నాయకుడు నర్సింహులు, బూత్ అధ్యక్షుడు నరేష్, సాయి, శేఖర్ రెడ్డి, సాయి చరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా శ్రీపాల్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా హవేలీ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన ఎక్కలదేవి శ్రీపాల్‌ను నియమిస్తూ మెదక్ బీజేపీ పార్లమెంటరీ అభ్యర్థి రఘునందన్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన నియమించిన జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వెంకట్రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-నిజాంపేట : మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని చల్మెడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చల్మెడ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామరెడ్డిని ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే మెదక్ అభివృద్ధి కోసం కృషి చేస్తారని కంతా రెడ్డి తిరుపతి రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, భాస్కరరావు, ఎంపీటీసీ బాల్రెడ్డి, లచ్చిరెడ్డి, పప్పుల కిష్టారెడ్డి, నాళం కిష్టగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ , బీజేపీల మోసపూరిత మాటలు నమ్మొద్దు

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మంచి స్పందన

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్





కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రజలకు సూచించారు. నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్పూర్, తిరుమలాపూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగాపూర్, అచ్చంపేట, నారాయణపూర్, కాజిపేట్, మంతూర్, రెడ్డిపల్లి తదితర గ్రామాలలో ఎమ్మెల్యే సునీత రెడ్డి పర్యటించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు సరఫరా సరిగా లేదని 6 గ్యారంటీల పథకాలు 100 రోజుల్లో అమలు పరుస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అబద్ధపు మాటలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని ఆమె ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం ఖాయమన్నారు. ఎ గ్రామానికి వెళ్లిన బీ ఆర్ ఎస్ పార్టీకి ప్రజల నుచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భోగ శేఖర్, నాయకులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్ తోంట వెంకటేష్, జితేందర్ రెడ్డి, కరుణాకర్, రవి, సీనాధిపతి, శ్రీరాములు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమాగం

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలిస్తే 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు

ఎమ్మెల్సీ, కేసీఆర్ రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్రంలో నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమాగమవుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంక్రటాంరెడ్డికి మద్దతుగా మండలంలో పోచమ్మ రాల్, బొగడ భూపతిపూర్, శాలిపేట గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏమరుపాటుతో కాంగ్రెస్‌కు ఓటు వేసి కడగండ్ల పాలయ్యామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాద మహిమతో తెలంగాణలో కరువు రాజ్యమేలుతుందన్నారు. ఒకవైపు అడుగంటుతున్న భూగర్భ జలాలు, దానికి తోడు కరెంటు కష్టాలు రైతులను ఆగం చేశాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు, రైతులకు అందించిన సంక్షేమ ఫలాలు ఒక్కటొక్కటిగా కనుమరుగవుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రైతు బంధు, వృద్యాప పింఛన్, కెసిఆర్ కిట్ కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. నాలుగు నెలల కాలంలో తెలంగాణను ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఇకనైనా అప్రమత్తతో ఓటు వేయకపోతే ఇబ్బందులకు గురి అవుతామని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంక్రటాంరెడ్డి పేద ప్రజల కోసం 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని ప్రకటించడం గొప్ప విషయమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంక్రటామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, మన జీవితాలను బాగు చేసుకుందామని శేరి సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కిషన్ గౌడ్, ఎన్నికల సమన్వయకర్త బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొంపల్లి సుభాష్ రెడ్డి, సతీష్ రావు, సాప సాయిలు, మేకల సాయిలు, రాజు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా

జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



మరోసారి ఆశీర్వదించి తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిలపల్లి ఎంపీటీసీ దామోదర్. శివయ్య పల్లి బూరుగుపల్లి టింకటి గ్రామాలకు చెందిన పలువురు యువకులు పేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు.. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ మంగళవారం అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బీజేపీతోనే భారతదేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని మూడోసారి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీని గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మాజీ సర్పంచులు సూర్య ప్రకాష్, సుభాష్, గంగారెడ్డి, సాయిలు, వెంకయ్య, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర్, మంగలి కృష్ణ, సురేష్, సాయిలు, బుగుడాల కృష్ణ పాల్గొన్నారు.

మే2 లోగా ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫీజు చెల్లించాలి

ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-మెదక్



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు -2024 ఈనెల 24వ తేదీన ప్రకటించబడ్డాయని, ఈ ఫలితాల్లో ఫెయిలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర, రెండవ సంవత్సర విద్యార్థులు పరీక్ష ఫీజును మే 2వ తేదీ లోపు తమ కళాశాలలో చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ సోమవారం తెలిపారు. మే 2వ తేదీ తర్వాత ఫీజు చెల్లించేందుకు అవకాశం లేదన్నారు. ఇంప్రూమెంట్ రాయదలచిన మొదటి సంవత్సర విద్యార్థులు సైతం మే 2 వ తేదీ లోపు కళాశాలలో ఫీజులు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్ కొరకు దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు మే 2వ తేదీ లోపు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్ని మేనేజమెంట్ల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ గడువు తేదీ లోపుగా ఫెయిలైన విద్యార్థుల నుంచి ఫీజులు సేకరించి ఆన్‌లైన్ ద్వారా ఇంటర్మీడియట్ బోర్డుకు చెలించుటకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియెగించుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ-టేక్మాల్

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంప్రూమెంట్ రాయాలనుకునే విద్యార్థులు మే రెండవ తేదీ లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాష్ చంద్ర అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫైన్‌తో చెల్లించే అవకాశం లేనందున విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని కోరారు.

మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి



మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన సోదరుడు వెంకట నారాయణ రెడ్డి, సోదరి సరితలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ చిందం సబిత రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులతో పాటు వారు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారిత కేసీఆర్‌తోనే సాధ్యమని, మహిళా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశ పెట్టి నిరంతరాయంగా అమలు పరిచిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆసరా పింఛన్లు, వితంతు మహిళల పింఛన్లు, బీడీ కార్మికుల పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలు ప్రవేశ పెట్టడమే కాదు నిరంతరాయంగా అమలు చేసి మహిళా సాధికారితకు పునాది, వేసిన ఘనుడు కేసీఆర్ అని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీల గాలి మాటలు, మోసపూరిత వాగ్దానాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దౌలతాబాద్ జెడ్పీటీసీ రణం జ్యోతి, దొమ్మాట మాజీ సర్పంచ్ పూజిత, నార్సింగి మాజీ వార్డు సభ్యులు జోగు జీవన్ కుమార్, ఎండీ ఫరీద్, నాయకులు ఎర్ర కుమార్, ఏర్గమొల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



చెరువులో పడుకున్న గేదెలను తీసుకు రావడానికి వెళ్లి చెరువులో ప్రమాదవశాత్తు మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. పాపన్నపేట ఎ ఎస్సై సంగన్న తెలిపిన వివరాల ప్రచారం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల పెంటయ్య (56) సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన సిద్ధగౌడ్‌తో కలిసి చెరువులో పడుకున్న గేదెలను బయటకు తేవడానికి పెంటయ్య విట్టల్ చెరువులోకి దిగాడు. కొద్దిసేపటికి చెరువులో మునిగిపోయాడు. చెరువు గట్టుపై ఉన్న సిద్దా గౌడ్ చుట్టుపక్కల వారిని పిలువదానికి దగ్గర ఎవరు లేకపోవడంతో ఊరు దగ్గరికి వెళ్లి గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తులు చెరువు వద్దకు వచ్చి వెతకగా పెంటయ్య శవం లభించింది మృత్యుని కుమారుడు విక్రమ్ కుమార్ యాదవ్ ఫిర్యాదు మేరకు పాపన్నపేట ఏఎస్ఐ సంగన్న సంఘటన స్థలానికి వెళ్లి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పోచమ్మరాల్ చెక్ పోస్ట్‌ను సోమవారం తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డును పరిశీలించి తగు సూచనలు చేశారు.. మండల పరిధిలోని నాగపూర్, తొగిట, హవేలీ ఘనపూర్, లింగసానిపల్లి, బి. తిమ్మాయిపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లకు కల్పించవలసిన కనీస సౌకర్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. గ్రామాలలో బిఎల్ఓల ద్వారా జరుగుతున్న ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోవు రెండు రోజులలో మొత్తం పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యా తండాలో బోనాల పండగ

బోన మెత్తిన మాజీ ఎమ్మెల్యే పద్మ

నవతెలంగాణ -పాపన్న పేట



రాజ్యా తండాలో సోమవారం సాయంత్రం గిరిజన మహిళలు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బోన మెత్తి గిరిజన మహిళలతో కలసి నృత్యం చేశారు. అనంతరం ఊరేగింపుగా తరలి వెళ్ళి సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. రాజ్యా, కళ్ళ, జయరామ్, రుగ్య, సీత్యా తండాలకు చెందిన మహిళలు, గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు తీశారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ శోభ యాత్ర నిర్వహించారు. ఇటీవల నూతనంగా నిర్మించిన సేవాలల్ మహారాజ్, జగదంబ మాతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. గత మూడు రోజులుగా తండా వాసులు కఠిన దీక్ష లతో గడుపుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేశం, రవీందర్, అనిల్ రెడ్డి, స్థానికులు లోక్య, పీక్య, రాజు, ప్రేమ్, బాబు, టాకిర్య తది తరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రోహిత్ రాక

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



హవేలీ ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ సోమవారం తెలిపారు. హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

బీరప్ప ఉత్సవాల్లో శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తొగుట



ఎల్లారెడ్డిపేట బీరప్ప ఉత్సవాలలో చెరుకు శ్రీని వాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఎల్లారెడ్డి పేట గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ బీరప్ప దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. సకాలంలో వర్షాలు కురవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మిడిదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, మాజీ సర్పంచ్ పాగాల కొండల రెడ్డి, బుర్ర నరసింహులు, దేవునూరి పోచయ్య, నాయకులు గంట రవీందర్, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

రేపు వేసవి క్రీడాశిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని వడ్లూర్ బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే1వ తేది నుంచి సాఫ్ట్ బాల్ వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని ప్రారంభి స్తున్నట్టు శిక్షణ శిబిర ఇంచార్జ్ వెగ్గలం సతీష్ కుమార్ తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం నిర్వహించనున్నా మని ఆసక్తిగల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సతీష్ కుమార్ సూచించారు.

ఆత్మగౌరవ ప్రతీకలో దేవులపల్లి రమేశ్‌కు చోటు

నవతెలంగాణ-నంగునూరు



మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను గురించి తెలియ జేసిన ఆత్మగౌరవ ప్రతీకలో దేవులపల్లి రమేశ్‌కు చోటు కల్పించారు.నంగునూరు మండల కేంద్రానికి చెందిన రచయిత దేవులపల్లి రమేశ్ మహా సంకలనంలో 'అంబరమంటే సంబురం' కవితకు చోటు దక్కింది. దేశంలోనే మేడారం జాతరకు అతి పెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందింది. ఆ జాతరపై బండి ఉష సంపాదకత్వంలో 535 మంది కవులు, కవయిత్రుల విరచిత కవిత, గేయ, పద్య, మహా సంకలనంలో సమ్మక్క -సారలమ్మల జాతర విశిష్టతను తెలిపే విధంగా ఆత్మ గౌరవ ప్రతీక పుస్తకాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తనను భాగస్వాములను చేసినందుకు బండి ఉషాకు కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత పుస్తక ప్రతులను కవి లక్ష్మయ్య అందజేశారని తెలిపారు.

భారతీయ జనతా పార్టీ గడపగడప ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు మద్దతుగా గడపగడపకు కరపత్రాలను పంచుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని వివరిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను గడపగడపకు తెలుపుతూ కమలం పువ్వు గుర్తు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొమురయ్య, కుంట సత్యం, బూత్ అధ్యక్షులు ఎర్రయ్య రమేష్ గుప్తా, రాజేందర్ సింగ్, శ్రీనివాస్, గంధ మల్ల చంద్రం,రాజు, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిపే మేడేను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అని అన్నారు. ఆర్టిజన్‌లకు ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, ఆర్టిజన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్టిజన్లు పరమైన చేయలేదని ఒకే సంస్థలో రెండు సర్వీసు రూల్స్ ఉన్న సంస్థ ఏదైతే ఉందో విద్యుత్ సంస్థలోనే ఉందన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 23 వేల కుటుంబాలను విద్యుత్ సంస్థలో పర్మినల్ చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సెక్షన్ అధ్యక్షులు నర్సింలు, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి

నవ తెలంగాణ-కొమురవెల్లి



భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి సోమవారం మల్లన్నను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గంగరేగు చెట్టుకు ముడుపు కట్టారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం సంతృప్తినిచ్చిందని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, సానాది భాస్కర్, సార్లలింగం, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకోవడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు

సల్కం సేవలు అభినందనీయం

పోతారంలో అంబలి పంపిణీ ప్రారంభం

నవ తెలంగాణ- దుబ్బాక



సల్కం మల్లేశం యాదవ్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తన పుట్టిన ఊరికి అనేక సేవలందిస్తున్న మల్లేశం యాదవ్ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేశం యాదవ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన 'ఉచిత అంబలి పంపిణీ' కేంద్రాన్ని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.గత ఐదేళ్లుగా పోతారంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఉచిత అంబలి పంపిణీ నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాడని గుర్తు చేశారు. కరోనా లాక్ డౌన్‌లో గ్రామస్తులందరికీ కూరగాయలు, బియ్యం, పప్పులు వంటి వాటిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో భగవంతుని ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, కొంగర రవి, కడుదూరి నరేందర్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, బాస మధు, బురాని శ్రీకాంత్, మట్ట కిషన్ రెడ్డి, ఆకుల భరత్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, రాజులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామ రక్ష

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్



తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరం కృషి చేయాలన్నారు. నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని, మాజీ సీఎం కేసీఆర్ అంటేనే ప్రజలకు ఒక నమ్మకం భరోసా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారని ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ జె వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మండల సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, చిన్న మల్లయ్య, బారాస నాయకులు రమేష్ గౌడ్, కే నర్సింహులు, అశోక్ రావు, రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సందీప్ రెడ్డి, నర్సింహులు, శివకుమార్ , మోహన్ బాబు, పర్వతాలు, వెంకటేష్, బాల్ నర్సు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మహిళ కార్యకర్తలు

నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణ కేసీఆర్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ కార్యకర్తలు సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అస్మా, భవాని, పద్మ, సుల్తాన, పర్వీన్‌లు పార్టీలో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటితో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కళ్యాణానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప, కామరాతుల కళ్యాణానికి మద్దూరు, దూళ్మిట్ట, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిలు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, దండు సోమయ్య, కాసర్ల కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నందా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-మద్దూరు

ఎంపీ ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించి సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే పేద ప్రజలపై అనేక భారాలు మోపుతుందని ఆయన తెలిపారు. పెత్తందారి వ్యవస్థలకు ప్రధాని మోడీ కొమ్ముకాస్తారని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థిని ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, సిపిఎం నాయకులు ఎండి షఫీ, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దయ్యాల కనకయ్య, నాయకులు చేవెళ్ల శంకర్, గూడా బాల్ రెడ్డి, సిద్ధి లింగం, తదితరులు పాల్గొన్నారు



33 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుంది

నవ తెలంగాణ-సిద్దిపేట



మాజీ సీఎం కేసీఆర్, ఎంఎల్ఏ హరీశ్ రావు సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీ చేరికలు ఉంటున్నాయని, 33 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కనిపిస్తుందన్నారు. సిద్దిపేటలో మదన్మోహన్ తర్వాత కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని నాయకులు, కార్యకర్తలు ఉన్నారన్నారు. వారందరి కోసం సిద్దిపేటలో నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్నదన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయానికి ప్రజలు, అధికారులు వచ్చి సమస్యలు విన్నవించుకుంటున్నారని, వాటన్నిటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరి, మార్క సతీష్ గౌడ్, తప్పెట శంకర్, రెండో వార్డ్ అధ్యక్షులు నాయిని సాయి మల్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు రాజమణి, కౌన్సిలర్స్ బుచ్చిరెడ్డి, సాకి ఆనంద్, కుమార్, శ్రీనివాస్ గౌడ్, రాజ్ బహదూర్, సాంబమూర్తి, నాయిని నరసింహారెడ్డి, కలిమ్ముద్దీన్, వహీద్ ఖాన్, చంద్, వహాబ్, గయాజుద్దీన్, బీజనీ, దాస అంజయ్య, బిల్లా ఇస్తారి, మోత్కూరి శ్రీనివాస్, బాలమల్లు, యాదగిరి, బెల్ల సుధాకర్, సంతోష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లడం ఖాయం

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



పార్లమెంట్ ఎన్నికల తర్వాత కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా రాజగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు గెలవడం కష్టమేనని, పార్లమెంట్ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగైపోతుందని జోస్యం చెప్పారు.గత పదేళ్ల కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసిందని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం హరీష్ రావు, కవిత బీజేపీలోకి వెళ్ళడం ఖాయమన్నారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలుపొందాడని,రాష్ట్రంలో దొంగ ఓట్లు,ఫోన్ ట్యాపింగుతో బీఆర్ఎస్ పార్టీ 39సీట్లు గెలిచిందని ఆరోపించారు. ఆగష్టు 15లోగా రైతులందరికీ తప్పకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, దశల వారీగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తామని తెలిపారు. హరీష్ రావు ఇప్పటికైన రాజీనామ డ్రామాలు బంద్ చేయాలని హెచ్చరించారు. కవిత లిక్కర్ స్కాంలో జైలులో ఉంటే కేసీఆర్ సిగ్గులేకుండా బస్సు యాత్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. అంతకుముందు గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికవర్గ చైతన్యానికి, ఐక్యతకు "మేడే" సంకేతం

నవ తెలంగాణ-గజ్వేల్



శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినమును సాధించుకోవడానికి లక్షలాది కార్మికుల గొంతుకలు ఒకటైన చరిత్రకు సాక్ష్యం మేడే అని అంతర్జాతీయ కార్మిక వర్గ చైతన్యానికి, ఐక్యతకు సంకేతం "మేడే" అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. సోమవారం గజ్వేల్‌లో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 1886లో అమెరికాలో షికాగో నగరం లోని హేమార్కెట్‌లో మే 1న వందలాదిమంది కార్మికులతో ప్రారంభమైన పోరాటానికి మద్దతుగా లక్షలాదిమంది కార్మికులు తోడై ప్రదర్శన నిర్వహించారు. ఆ ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయినారు వారి గుర్తుగా స్మరించుకోవడానికి ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవడానికి నేడు ప్రపంచవ్యాప్తంగా "మేడే" ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా కార్మికులు నిర్వహించుకుంటున్నారు. ఆనాడు జరిగిన పోరాటంతో రోజుకు 24 గంటలను మూడు భాగాలుగా ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు వ్యక్తిగత జీవితం, కోసం సాధించుకున్న హక్కులను నేడు పాలిస్తున్న పాలకులు తుంగలో తొక్కి పనిగంటలను పెంచి శ్రమదోపిడికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్రం పూర్వం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కుల రక్షణ కొరకై ఉన్న చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తున్నారు ఈ ప్రయత్నాలను కార్మిక వర్గము ఐక్యతతో త్రిప్పికొట్టాలని మేడే సందర్భంగా ప్రతి కార్మికుడు ప్రతిభ బూనాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని పరిశ్రమల వద్ద, కార్మికుల అడ్డాల వద్ద కార్మికుల కార్యాలయాల వద్ద మే ఒకటవ తేదీన జెండాలు ఎగురవేయడం ద్వార కార్మిక ఐక్యతను చాటాలని "మేడే" ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి

నవతెలంగాణ-మర్కుక్



నెరవేరని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, ఎంపీపీ పాండుగౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని బావానందాపూర్, గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని, మాజీ సీఎం కేసీఆర్ మండలం కావడంతో జిల్లాలోనే మండలం నుంచి అత్యధిక ఓట్లు వేసి గెలుపులో కీలకపాత్ర పోషించాలని ఓటర్లను వేడుకున్నారు. ఇరి గ్రామాలలో సల ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లిఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గడ్డం ప్రసాద్, నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల కనకయ్య, లక్కాకుల నరేష్,బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మాజీ సర్పంచులు గాయత్రి బాల నర్సయ్య, లక్కాకుల నరేష్, అశోక్, ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఆయా శాఖల మాజీ డైరెక్టర్లు పత్తిబాబు యాదవ్,సంతోష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జగదీశ్ సింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంమోహన్ రెడ్డి, రామచంద్రం, దుర్జన్ సింగ్, నర్సింలు, వెంకటేష్, రామ్ సింగ్, జుగ్ రాజ్ సింగ్, ఐలేని, శ్రీశైలం, రాంరెడ్డి, దశరథం, తదితరులున్నారు.



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్ బానిస

పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్

నవ తెలంగాణ-దుబ్బాక



దళితుల ఆత్మగౌరవాన్ని దొరల కాళ్ళ దగ్గర పెట్టిన దుర్మార్గుడు, దళితుల మధ్యలో చిచ్చుపెట్టి రాజకీయంగా పబ్బం గడపాలని చూస్తున్నాడని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్ బానిస అంటూ దుబ్బాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్వేరోస్ పేరిట ఎంతో మంది యువత జీవితాల్ని ఆగం చేశాడని మండిపడ్డారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్లిన యూత్ కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు బురాని శ్రీకాంత్‌ను మల్లు రవి అవమానించాడంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచరులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత, బహుజనలంతా ఏకమై అర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఓడిస్తామని హెచ్చరించారు. బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ మల్లు రవి ప్రోద్భలంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని, తనను సొంత కొడుకు వలే ఆదరించే మల్లు రవి పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సిర్పూర్ కాగజ్ నగర్ వలే నాగర్ కర్నూల్ లోనూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు డిపాజిట్ దక్కదన్నారు.కాంగ్రెస్ ఏంపీ అభ్యర్థి మల్లు రవి 5 లక్షల మెజార్టీతో గెలవబోతున్నారని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు సల్కం మల్లేశం యాదవ్,గడ్డం శ్రీనివాస్ గౌడ్,తునికి సురేష్,మల్లుగారి రామ్ చంద్రారెడ్డి,ఆకుల దేవేందర్ పలువురున్నారు.

వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం

నవ తెలంగాణ-సిద్దిపేట



బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పిన హామీల మూలంగా బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయం ఖాయమని 41వ వార్డు కౌన్సిలర్ సాయన్న గారి సుందర్ అన్నారు. సోమవారం పట్టణంలో వెంకట్రామిరెడ్డి విజయం కోసం ఇంటింటా ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి ఒక సంక్షేమ పథకం అందిందన్నారు. చదువుకున్న వ్యక్తి వెంకటరామిరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసం గారి వెంకన్న, శేఖర్, రవీందర్, లిఖిత్, బాబా, చందర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటేలో తెలంగాణ ప్రతిభ

నవతెలంగాణ -నంగునూరు



జాతీయ సెమినార్‌లో తెలంగాణ నుంచి సెన్సాయి ఎం.ఎస్ పాషా ఆధ్వర్యంలో టీంలోని 8 మంది క్రీడాకారులతో కూడిన కరాటే బృందం అక్కడ విశేష ప్రతిభ కనబరిచింది. జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని కొల్లం టౌన్ లో చిల్డ్రన్స్ పార్కు ఆశ్రమంలో జాతీయస్థాయి సెమినారు నిర్వహించారు. ఇందులో తెలంగాణ నుండి సెన్సాయి ఎం.ఎస్ పాషా ఆధ్వర్యంలో టీం లోని 8 మంది క్రీడాకారులతో కూడిన కరాటే బృందం అక్కడ విశేష ప్రతిభ కనబరిచారు. జపాన్ సెన్సాయి మినిస్ట్రీ ఆఫ్ జపాన్ ఇన్స్ట్రక్టర్ సెన్సాయి 'ఇనాడా 'గారిచే పాషా టీం ప్రశంస పత్రాలను అందుకున్నారు. హైదరాబాద్ కు చెందిన జె. నాగరాజు, సిద్దిపేట జిల్లాకు చెందిన సొప్పరి ఎల్లదాసు, విజ్జగిరి ప్రభాకర్, చింతల మల్లేశం ,పొన్నబోయిన నవీన్, అలాగే చిల్డ్రన్స్ స్థాయిలో జె.లోకేష్, సిహెచ్ రిషిత్ పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. నేషనల్ లెవెల్ సెమినార్‌కు చెందిన ప్రశంసా పత్రము అందుకోవడము జరిగిందని తెలంగాణ జపాన్ కరాటే చోటు ఫెడరేషన్ చీఫ్, టీం కోచ్ ఎం.ఎస్ పాషా తెలియజేశారు. ఈ సందర్భంగా జపాన్ సెన్సాయి ఇనాడా తదితరులు పాషను అభినందించారు. వివిధ రాష్ట్రాల నుండి 600 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు.ఇందులో కటా కుమితే కిహన్స్ అడ్వాన్స్ టెక్నిక్స్, అడ్వాన్స్ హైయర్ కటాస్ విభిన్న అంశాల నేర్పించారని చెప్పారు.

అంబేద్కర్ ఆశీర్వాదం తీసుకున్న వధూవరులు



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని కోడిమల్ల ప్రసాద్ మౌర్య. వారి చెల్లె కన్యా కుమారి (కళ్యాణి) సతీష్‌తో ఆది వారం రోజున ప్రజ్ఞాపూర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వివాహం జరిగింది. అనంతరం రాత్రి సమయంలో కుల అధ్యక్షుడు పరశురాం, సమరు పరశు రాం ఆధ్వర్యంలోని బానసంచాలు కాల్చుతూ పెద్ద ఎత్తున చిందులు వేస్తూ కొనసాగారు. అనంతరం ప్రజ్ఞాపూర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, నాగరాజ్,ప్రసాద్, శ్రీకాంత్, గణేష్, బాబు, నరేష్ యాదవ్, నవీన్ అభి తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం చేశారు. మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ఉద్దెర మాటలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రైతులకు బోనస్ ఇస్తానని ఇవ్వకుండా ముఖం చాటేసిందని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రబారి ఎర్రం మహేష్, కోడూరి నరేష్, ఉపేందర్ రావు, నీలం దినేష్, గుండ్ల జనార్ధన్, బైరి శంకర్, బాసంగారి వెంకట్, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, దేవేందర్, సత్యనారాయణ, యాదన్ రావు, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్, ఉమా సురేషన్ రెడ్డి, పద్మ, వినోద పాల్గొన్నారు.

100 కిలోల ముత్యాల తలబ్రాలను ప్రకటించిన భద్రాచల దేవస్థానం

నవతెలంగాణ-గజ్వేల్



శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా నిర్వహించి కళ్యాణానికి అందించిన శుభ సందర్భంగా భద్రాచల దేవస్థానం వారు 100 కిలోల ముత్యాల తలాంబ్రాలను ప్రకటించింది. మంగళవారం భద్రాచల దేవస్థానం వారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకి అందజేయనున్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

నవ తెలంగాణ-సిద్దిపేట : సిద్దిపేట, దుబ్బాక డిపోల పరిధిలోని పరిసర ప్రాంత ప్రజల కోసం మంగళవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బస్సు ప్రయాణంలో సమస్యలు, సలహాలు, సందేహాల కొరకు చరవాణి 9959226271 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. 12 గంటల నుండి 1 గంట వరకు డయల్ యువర్ డిఎం నిర్వహిస్తున్నామన్నారు.

సమ్మర్ కరాటే ఉచిత శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ-సిద్దిపేట



జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా, సిద్దిపేట షోటకన్ స్టైల్ వారీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో రెండు ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామని జిల్లా జోనల్ చీఫ్ కరాటే మాస్టర్ భాగ్యరాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మే 1 నుంచి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని, అంబిటస్ స్కూల్ భారత్ నగర్‌లో ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, సహస్ర హై స్కూల్ ఆదర్శ నగర్ స్ట్రీట్ నంబర్- 7లో ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. 6-18 సంవత్సరాల గల విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గలవారు వివరాలకు 9652881107 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు..

కవులు, రచయితలపై ఏబీవీపీ దాడి హేయమైన చర్య

నవ తెలంగాణ-సిద్దిపేట

సెక్యూలర్ రైటర్స్ ఫోరం సమూహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సులో ఈ అనేక అంశాలపై చర్చలు జరుగుతుండగా హాల్ లోపలికి వెళ్లిన ఎబివిపి నాయకులు దాడి చేయడం ఏమైనా చర్యని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ హాల్లోకి వెళ్లి బ్యానర్ చింపి, సభను అడ్డుకోని , డా: పసునూరి రవీందర్, ప్రొఫసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షఉపీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశారని, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేయడమే కాకుండా అక్కడ ఉన్న మహిళలపై అనుచితంగా వ్యవరించారని, తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలో విద్యార్థి సంఘం పేరుతో ఎబివిపి అరాచకాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భావప్రకటనను హరించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గతంలో సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, నిన్న హెచ్.సి.యు.లో గంజాయి, మద్యం మత్తులో విద్యార్థులపై దాడి, నేడు వరంగల్ లో కవులు, రచయితలపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎబివిపి నాయకులు రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తరలిన నాయకులు కార్యకర్తలు

నవతెలంగాణ జగదేవపూర్



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మద్దతుగా తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో జగదేవపూర్ లో నిర్వహించిన రోడ్ షో లో ప్రజలు జననిరాజనం పలికారు. దేశంలో పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నయన మాట్లాడుతూ ఈ దేశానికి ఇందిరా చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె ప్రధానిగా ఉన్న సమయంలోనే మెదక్ ప్రాంతానికి ఇండస్ట్రీలు, కంపెనీలను నెలకొల్పి ఉపాధికి బాటలు వేశారన్నారు. బీఆర్ఎస్, బిజెపి, మోసపూరిత మాటలు నమ్మకండి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూసిందన్నారు. ఇకపోతే జగదేవపూర్ లో ఎక్కువశాతం కార్మికులే ఇక్కడ నివసిస్తుంటారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను గెలిపిస్తే ఇక్కడే గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను సైతం తీరుస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని గుర్తు చేశారు. సందర్భంగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవ తెలంగాణ - మిరుదొడ్డి



వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాక కాలుజారి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండల శివారులో సోమవారం చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్సై రవి కాంతారావు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన రాములు (63) అక్బర్ పేట భూంపల్లి శివారులోని కూడవెల్లి వాగులో చేపల వేటకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరారు. ఈ క్రమంలో వల వేసే క్రమంలో ప్రమాదవశాత్తు వలలో చుట్టుకుని ఊపిరాడక నీట మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య మన్నెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది భస్మాసుర హస్తం

దుబ్బాక ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో వినిపిస్తా :రఘునందన్ రావు



నవతెలంగాణ-దుబ్బాక

పదేళ్ల అధికారంలో ఉండి ఏనాడు రైతుల సమస్యల్ని పట్టించుకోని బీఆర్ఎస్ ఇప్పుడు రైతుల పట్ల కపట ప్రేమ చూపుతోందని, అధికారం చేజిక్కించుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి రూ.15 వేల రైతుబంధు, రూ.4 వేల పెన్షన్, ఆడబిడ్డలకు రూ.2500 ఇస్తానని మోసం చేశాడని, తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీఎం రేవంత్ 1000 అబద్ధాలు ఆడుతున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలది భస్మాసుర హస్తమేనని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. దుబ్బాక ఎమ్మెల్యేగా ఈ ప్రాంత సమస్యల్ని అసెంబ్లీలో ఎత్తి చూపినట్లే తనను ఎంపీగా గెలిపిస్తే దుబ్బాక ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ రైతు సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారం చేపట్టి ఆరు నెలలవుతున్నా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి నెరవేర్చలేదన్నారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణామాఫీ చేస్తానని చెప్పి నేటికీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మోదీ సర్కార్ రైతులకు యూరియా కొరత లేకుండా సబ్సిడీపై యూరియా, దుక్కిమందును అందించిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని మే 13న జరగబోవు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మేళనంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కే.మహిపాల్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జీ.మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, మాజీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్, బీజేపీ దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు కే.సుభాష్ రెడ్డి, ఏ.శివప్రసాద్ గౌడ్, పలువురు కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత ఫైర్ ఇంజన్ వాహనంతో ఇబ్బందులు

కొత్తది మంజూరు చేయాలని డీ.ఎఫ్.ఓకు వినతి

నవ తెలంగాణ -దుబ్బాక



ప్రస్తుతం ఉన్న పాత ఫైర్ ఇంజన్ వాహనంతో అత్యవసర సేవల్ని అందించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాకలో ఫైర్ స్టేషన్ కు సొంత భవనం లేక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఫైర్ ఇంజన్‌ను నిలుపుతున్నారని, అది కూడా పాతది కావడం వల్ల అత్యవసర సేవల్లో ఆటంకం కలుగుతుందన్నారు. దుబ్బాకకు నూతన ఫైర్ స్టేషన్, నూతన ఫైర్ ఇంజన్, మినీ ఫైర్ ఇంజిన్, బుల్లెట్ వాహనాల్ని మంజూరు చేయాలని కోరుతూ, దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం పక్షాన సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డీ.ఎఫ్.ఓ కార్యాలయంలో సూపరిండెంట్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

బీజేపీ విజయం ఖాయం

నవతెలంగాణ -గజ్వేల్ : పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు విజయం ఖాయమని మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు మనోహర్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి మళ్లీ గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకు ఓట్లు వేయవద్దని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంటింటికి సంక్షేపథకాలు అందించిందన్నారు. ఓబీసీ మోర్చా పట్టణ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. దువ్వల రాజు యాదవ్, బిజెపి నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి, ఎల్లురామిరెడ్డి, ఉప్పల మధు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రసాద్, వెంకట్ రెడ్డి, విజయ్, కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- భువనగిరి పార్లమెంటు సిపిఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- సీఐటీయూ హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-చేర్యాల

కేంద్రంలో మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నిర్ణయం తీసుకుందని సిఐటియు హమాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ విమర్శించారు. మండలంలోని ఆకునూరు, చుంచనకోట గ్రామాల హమాలీ కార్మికులను సోమవారం సుధాకర్ కలిసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న కార్మిక చట్టాలను తొలగించి నాలుగు కోడ్‌లుగా విభజించి పని గంటలను 8 నుంచి12 గంటలకు పెంచి కనీస వేతనాన్ని తగ్గించి కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని, భద్రతను పట్టించుకోని ఈ మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, బడా పెట్టుబడిదారుల కొమ్ముకాస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులను వారి హక్కులను కాలరాసి కనీస వేతనం రోజు రూ.176 లుగా నిర్ణయించి రోజు రూ.176లు సంపాదించి రోజులో 45 రూపాయలు ఖర్చు పెట్టే ప్రతి కార్మికుడికి ఎలాంటి చట్టాలు, భద్రత, హక్కులు వర్తించవని చట్టం చేసిందని, దీనిని సిఐటియు, సిపిఐ(ఎం) పార్టీ పూర్తిగా వ్యతిరేకించడం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు రోజు కూలి రూ.600 లు ఉండాలని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకనుగుణంగా ఈ కనీస వేతనాన్ని పెంచాలని, దీని కనుగుణంగా ప్రస్తుతం కనీస వేతనం ప్రతీ కార్మికుడు రూ.26 వేలు వేతనం పొందాలని నిర్ణయించిందని, సుప్రీంకోర్టు చేసిన జీవోలను తుంగలో తొక్కి బిజెపి మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గాన్ని, ప్రజలను ఐక్యం కాకుండా చీల్చడం కోసం కులం, మతం పేరుతో విభేదాలు సృష్టించి కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదన్నారు. కార్మిక వ్యతిరేక విధానం గల బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో వారి అభ్యర్థులను చిత్తుగా ఓడించేందుకు కార్మికులంతా ఏకం కావాలని కోరారు. గత ఎన్నో సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి పోరాడుతున్నప్పటికీ బీజేపీ తమ అధికార బలంతో కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని, బీజేపీ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైందని, గ్రామాలలో ఉన్న కార్మికులను ఏకం చేసి బీజేపీని ఓడించేందుకు ఐక్యం కావాలన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి అనునిత్యం కార్మికుల,



కర్షకుల, పేద ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తె కొడవలి చుక్క గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్, పండుగ యాదగిరి, బొడిగం నర్సిరెడ్డి, దొండకాయల సంపత్, కడారి మల్లయ్య, కొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి సారూ..

- పాస్ బుక్ కోసం ఐదేళ్లుగా తిప్పుకుంటుండ్రు
- కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయాం
- కలెక్టరేట్ ఎదుట భార్య పిల్లలతో ప్లకార్డులు పట్టుకొని నిరసన

నవతెలంగాణ-మెదక్

వారసత్వంగా వచ్చిన భూమికి కొత్త పాస్ బుక్ ఇవ్వమని అర్జీ పెట్టుకుంటే ఐదేళ్లుగా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి అలసి పోయామని, తమకు న్యాయం చేయండి సారూ అంటూ ఓ బాధితుడు భార్య పిల్లలతో కలిసి వి వాంట్ జస్టిస్ అని రాసిన ప్లకార్డులు చేత పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన మెదక్ కలెక్టరేట్‌లో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు ఐడీఏ జీడిమెట్ల షాపూర్ నగర్ నివాసి పి. శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా తుప్రాన్ మండలం దతార్ పల్లి గ్రామ శివారులోని సర్వేనంబర్ 59లో గల 8 ఎకరాల 36 గంటల భూమిని తన తండ్రి పి. వేంకటేశ్వర్ రావు 2002 లో చింతల చిన మల్లయ్య అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అట్టి భూమిలో నుంచి అన్నకు 4 ఎకరాలు, తనకు 4.36 ఎకరాలను తండ్రి రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. అప్పటి నుంచి భూమిలో కాస్తు చేస్తూ బ్యాంకు రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. 2018లో ధరణి వచ్చాక తమకు కొత్త పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వమంటే అప్పటి స్థానిక తహశీల్దార్ ఇబ్బందులకు గురిచేసి కక్ష్యపూరితంగా వ్యవహరించాలని ఆరోపించారు. తాను కొనుగోలు చేసిన భూమి సీలింగ్ భూమి అని పార్ట్-బిలో ఉందని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్ చేయిస్తూ వచ్చిన భూమి 2018 నుంచి సీలింగ్ భూమి అని ఏ కారణం చేత చూపిస్తున్నారని ప్రశ్నిస్తే ఎవరూ సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా భూ సమస్యను పరిష్కరించాల్సిందిగా అధికారుల వద్దకు ప్రదక్షిణలు చేసిన ఎలాంటి ఫలితం కనిపించలేదని తెలిపారు. కలెక్టర్ స్పందించి తన భూమికి పట్టాదార్ పాసుబుక్ ఇవ్వాలని భార్య ముగ్గురు పసి పిల్లలతో కలిసి ప్లకార్డులు పట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య అదనపు కలెక్టర్ వద్దకు వెళ్లడంతో అక్కడికి వచ్చిన తూప్రాన్ డిప్యూటి తహశీల్దార్ ప్రభుదాస్‌ను బాధితుడి సమస్యను పరిశీలించాలని ఆదేశించారు. బాధితుడి భూమి ఫారెస్ట్, రెవెన్యూ పరిధిలో ఉండటం వలన డిస్ప్యూట్ ల్యాండ్‌గా పరిగణిస్తూ పార్ట్ బీ లో పెట్టడం వలన పెండింగ్‌లో ఉంచినట్లు అధికారి



వెల్లడించారు. ఎన్నికల అనంతరం తూప్రాన్ తహశీల్దార్ కార్యాలయానికి బాధితుడిని రావాల్సిందిగా తెలియజేశారు. ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వేతో భూ సమస్య పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు. పూర్తి వివరాలతో కలెక్టర్ దృష్టికి లిఖిత పూర్వకంగా అందజేయనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ స్పష్టం చేశారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలి

- గుజరాత్‌లో 30% పేదరికం
- కేరళ మోడల్‌గా దేశం మారాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య

నవతెలంగాణ -కొమురవెల్లి

ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం అడివయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం అభ్యర్థి ని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ భువనగిరి ఎంపీ నియోజకవర్గ పరిధిలో సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిందన్నారు. ప్రజల పక్షాన నిలబడే సిపిఎంను గెలిపించాలన్నారు. భువనగిరి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏనాడు కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదన్నారు. పదవిలో ఉన్నప్పుడు ప్రజల గురించి పట్టించుకోలేని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్ శక్తులకు అనుకూల, మతోన్మాద విధానాలు బలపడ్డాయని వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడింది దేశంలో వామపక్షాలే అని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ గుజరాత్ మోడల్ అని చెబుతున్న గుజరాత్‌లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతం పైగా పేదరికం పెరిగిందని చెప్పారు. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం ఇది 30% పైగా ఉంటుందన్నారు. కేరళలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 0.7% లోపలే పేదరికం ఉందని ఉపాధి ,ఉద్యోగ కల్పన మానవ అభివృద్ధికీ నివాస సౌకర్యం కల్పించిదని కేంద్ర ప్రభుత్వా నివేదికలే చెబుతున్నాయన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు, కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కేరళ మోడల్ నేడు దేశానికి అవసరం అని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతుంటే వాటిని కేరళ ప్రభుత్వం తీసుకొని ప్రభుత్వ రంగంలో నడుపుతున్నదని తెలిపారు. దేశంలోరైతుల నల్లచట్టాలు, నిరుద్యోగ సమస్య నూతన జాతీయ విద్యావిధానం, కార్మికుల నష్టం చేసే లేబర్ కోడ్లను, సిఎఎ, లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు కార్పొరేట్ శక్తులకు ఉపయోగం కల్గేలా తీసుకుని వచ్చిన వాటికి వ్యతిరేకంగా పోరాడిందని గుర్తుచేశారు. పార్లమెంట్‌లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో దేశ ప్రజలు ఆలోచించాలన్నారు యూ.పి.ఎ.-1 ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్‌లో ఉండటం వల్ల ప్రజాఅనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పొరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. గత



10ఏండ్ల కాలంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చి మనుస్మృతిని అమలు చేయాలని బీజేపీ చూస్తుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీని ఓడించడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా బీజేపీ హామీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. . ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్న బీజేపీ కి బుద్ధి చెప్పాలన్నారు. మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి గుర్తు సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, మండల నాయకులు తేలు ఇస్తారి, కానుగుల రాజు, సున్నం యాదగిరి, దయ్యాల పోచయ్య, నవనీత, దయ్యాల లింగవ, కనకవ్వ, వీరయ్య, శ్రావణ్, నరేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

బీరప్ప దయతో అందరూ చల్లగా ఉండాలి

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

స్వరాష్ట్రంలోనే మన గుళ్లకు, దేవుళ్ళకు, ఆదరణ లభిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో కుర్మకుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప దయతో తెలంగాణ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దేవాలయాలను అభివృద్ధి చేశారన్నారు. మన కొమురవెల్లి మల్లన్న పేరతో కేసీఆర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు, కుంటలను అభివృద్ధి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సాగునీటి సౌకర్యం, 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని



పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. ఏ గ్రామంలో చూసినా గ్రామ దేవతల పండుగలతో కళకళలాడుతుందన్నారు. నాడు కేసీఆర్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లివిరిసిందన్నారు. నేడు పంటలు ఎండిపోవ డంతో రైతులు బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీరప్ప దయతో సకాలంలో వర్షాలు కురియాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, సొసైటీ వైస్ ఛైర్మన్ కుర్మా యాదగిరి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, కంది రాంరెడ్డి, బక్క కనకయ్య, వెంకట్ గౌడ్, కనికి భాస్కర్, ప్రవీణ్, నీల రాజయ్య, మంగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొగుట గ్రామానికి చెందిన సుతారి కావ్య ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించిన విషయం తెలుసుకుని కావ్యను ఎమ్మెల్యే సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకులకు గేట్లు ఎత్తివేత

ఇంచార్జి మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నంగునూరు

ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకులకు గేట్లు తెరిచారు. నంగునూరు మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి లలితా నారాయణ సోమవారం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖతో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. గత మూడు మాసాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొంతమంది నాయకులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం గతంలో పనిచేస్తున్న మండల స్థాయి నాయకులు అడ్డు రావడంతో ఇంతకాలం ఎదురుచూడాల్సి వచ్చింది. దినదినం ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది మండలంలో ఓటింగ్ శాతం పెంచుకోవడం కోసం రాష్ట్ర నాయకత్వం ఆలోచన చేసి గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సురేఖ తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ పిల్లి లలితా నారాయణ దంపతులను పార్టీలో చేర్చుకున్నారు. పిల్లి నారాయణ గతం నుంచి నంగునూరు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతూ



వస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కులస్తుడు అయినందున మండలంలోని ముదిరాజులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం కోసం నారాయణ చేరినట్లు తెలిసింది. రాబోయే మరో మూడు నాలుగు రోజుల్లో నంగునూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు, జిల్లా పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు బెజ్జంకి క్రాసింగ్ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ద్యావనపల్లి మంజుల, రాజయ్య తమ అనుచరులతో నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. తిమ్మాయిపల్లిలోని పలువురు బీఆర్ఎస్ శ్రేణులు చేరుతున్నట్టు రత్నాకర్ రెడ్డి తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన కొరికుప్పుల సత్తయ్య ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏబీవీపీ మూకలను అరెస్టు చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలోనీ సెనేట్ హాల్లో లౌకిక విలువలు సాహిత్యం అనే అంశంపై జరుగుతున్న సదస్సులోనికి ప్రవేశించి మేధావులు, సాహితీవేత్తలు, లౌకికవాదులపై ఏబీవీపి నాయకులు జరిపిన దాడిని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కనకయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ దేశం రాజ్యాంగపరంగా లౌకిక దేశం, రాజ్యాంగం కల్పించిన హక్కులతో లౌకికవాదులు, మేధావులు సదస్సులు, సమావేశాలు జరిపితే మతవాదులు మతోన్మాదంతో దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే జెండా, ఒకే ఎజెండా ఉండాలన్న లక్ష్యంతో ఇలాంటి దాడులు జరుగుతున్నాయన్నారు. లౌకికవాదులు, మేధావులు, సాహితివేతలపై దాడి చేసిన ఏబీవీపీ మతమూకలను వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఉత్త మాటలు చెప్పే కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

బీజేపీ మండలాధ్యక్షుడు బూర్గోజు నాగరాజు

నవతెలంగాణ-కొమురవెల్లి

ఉత్త మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ మండల అధ్యక్షులు బూర్గోజు నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని మర్రి ముచ్చాల, లెనిన్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశ ప్రజలు వెనకబడ్డారన్నారు. తెలంగాణలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు బి ఆర్ ఎస్ ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు అయ్యిందని ప్రజలే మాట్లాడుకుంటున్నారన్నారు. రైతులకు చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ హామీని దేవుళ్ల మీద ఒట్టు వేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నారని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ. 2500, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం



ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజాక్షేత్రంలో ఓడించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల సంపదను కెసిఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. తప్పు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వంగ శివారెడ్డి, మండల కార్యదర్శి తలారి నాగరాజు, బూత్ అధ్యక్షులు మూటకోడూరు శ్రీనివాస్ చారి, పుల్లం కిష్టయ్య, పిన్నింటి ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.